

తాండూరు: పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు



బొంరాస్‌పేట : మెట్లకుంటలో శ్రమదానంలో పాల్గొన్న ప్రజలు



కులకచర్ల : శ్రమదానంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

# స్వచ్ఛత అందరి బాధ్యత

- తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న
- గ్రామాల్లో ఉత్సాహంగా స్వచ్ఛత-హీ-సేవా

తాండూరు, అక్టోబర్ 1: స్వచ్ఛత-హీ-సేవా కార్యక్రమంలో భాగంగా తాండూరు నియోజకవర్గంలో ఆదివారం కాలుష్య రహిత సమాజం కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. తాండూరు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అన్నారు. చెత్తరహిత పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రాణాంతకరమైన ప్లాస్టిక్‌ను ఎవరూ వాడరాదని సూచించారు. అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీ చేశారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా, మేనేజర్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట:** మెట్లకుంటలో నిర్వహించిన సమావేశంలో డీఎల్‌పీవో శంకర్‌నాయక్, ఎంపీవో పాండు పాల్గొని ప్రజలకు పారిశుధ్యం, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు వీధులు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, కార్యదర్శి సిద్ధు పాల్గొన్నారు.

**కొడంగల్:** మండలంలోని హస్నాబాద్‌లో సర్పంచ్ ఫకీరప్ప, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులతో కలిసి స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని గాంధీ విగ్రహ కూడలిలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల :** కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లోని గ్రామ గ్రామాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

**వికారాబాద్ :** పట్టణంలోని పలు వార్డుల్లో స్వచ్ఛతా-హీ-సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు ఆదివారం నిర్వహించారు. వార్డుల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**బంట్వారం:** మనం నివసించే ప్రతి వీధిని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ లావణ్య పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛతా-హీ-సేవా కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, వార్డు సభ్యులు, గ్రామస్తుడు సిద్ధిరాములు పాల్గొన్నారు.

**తాండూరు రూరల్:** పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు మండలం చెన్‌గేశ్‌పూర్‌లో స్వచ్ఛతా-హీ-సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లను, మురుగు కాల్వలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్ : హస్నాబాద్‌లో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్ పకీరప్ప

**ధారూరు:** మనం నివసించే ప్రతి వీధిని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ గడ్డమీది శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ పేర్కొన్నారు. ఆదివారం స్వచ్ఛత-హీ-సేవా కార్యక్రమాన్ని మోమిన్‌కలాన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పూడూరు:** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కోసం యువకులు ముందుకు రావాలని అడిషనల్ డీఆర్డీవో కె.నర్సింహులు, సర్పంచ్‌లు నవ్యారెడ్డి, బి.జయమ్మ, రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి, పూడూరు, తుర్కెఎన్కెపల్లి గ్రామాల్లో వేర్వేరుగా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛతా-హీ-సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు టి.రాజేందర్, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

**మర్పల్లి:** పతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పట్లూర్ గ్రామంలో స్వచ్ఛత-హీ-సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఇందిరాఅశోక్‌తో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం పోచయ్య, టీఏ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు సుకేందర్, బాలేశ్, ఐకేపీ సిబ్బంది గోపాల్, సునీత అరుణ్ పాల్గొన్నారు.



పూడూరు : పిచ్చి మొక్కలను తొలగిస్తున్న నాయకులు, అధికారులు



తాండూరు రూరల్ : చెన్‌గేశ్‌పూర్‌లో రోడ్లను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు



ధారూరు : మోమిన్‌కలాన్‌లో..

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

నవాబుపేట, అక్టోబర్ 1 : సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల ప్రగతే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు, వాటికి మంజూరైన నిధులు తదితర వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రశాంత్‌గౌడ్, రాంరెడ్డి, పర్మయ్య, గోవిందమ్మ, శ్రీనివాస్‌గౌడ్, అనితారెడ్డి, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆసిరెడ్డిగారి రంగారెడ్డి, ఖదీర్, ప్రకాశ్, ప్రభాకర్, నాగిరెడ్డి, రంగారెడ్డి, మల్లేశం, ఆనంద్‌రెడి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

## దేశ సేవకు మేము సైతం

**అగ్నివీరులుగా ఎంపికైన మండల యువకులు**

బొంరాస్‌పేట, అక్టోబర్ 1 : ఆర్మీలో సైనికులుగా పని చేయడానికి కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీరులను ఎంపిక చేస్తున్నది. దేశ రక్షణ కోసం మేము సైతం అంటూ బొంరాస్‌పేట మండలానికి చెందిన ఆమేర్, వినోద్, నరేందర్‌తో పాటు మరో యువకుడు అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. అగ్నివీరులుగా ఎంపిక కావడానికి నిత్యం సాధన చేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. ఈ యువకులకు ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి నాలుగేండ్లు విధులు నిర్వహించేలా డ్యూటీలు వేస్తారు. విధి నిర్వహణలో వారు చూయించే సామర్థ్యాల ఆధారంగా 50 శాతం మందిని ఆర్మీలో సైనికులుగా, ఇతర విభాగాలకు ఎంపిక చేసి మిగతా వారిని ఇండ్లకు పంపిస్తారు. ఇలా పంపించిన వారికి సర్టిఫికెట్ అందజేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో అగ్ని వీరులకు రిజర్వేషన్లు కల్పిస్తారు. దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే అగ్ని వీరులుగా ఎంపికయ్యామని యువకులు తెలిపారు.

## నేడు రక్తదాన శిబిరం



పోస్టర్లు విడుదల చేస్తున్న డీఎస్పీ శేఖర్‌గౌడ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

తాండూరు, అక్టోబర్ 1: రక్తదానం మహాదానమని తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. రక్తదానం చేస్తే ఆరిపోతున్న మరో జీవి ప్రాణాన్ని కాపాడగలమన్నారు. ఆదివారం తాండూరులో లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం, మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న గాంధీ జయంతి, లాల్ బహదుర్ శాస్త్రీ జయంతిని పురస్కరించుకొని సోమవారం తాండూరు పట్టణంలోని బాలాజీ మందిరంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్, మార్వాడీ యువమంచ్, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్టీని వీడిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

దోమ, అక్టోబర్ 1 : బీఆర్ఎస్ పార్టీని వీడిన నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని వైస్ ఎంపీపీ మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. దోమ ఎంపీపీ అనసూయ తనయుడు రాఘువేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ యాదయ్యగౌడ్ తన అనుచరుల తో కలిసి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతూ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాఘువేందర్‌రెడ్డికి విద్యార్థి దశ నుంచే రాజకీయ పాఠాలు నేర్పిన కొప్పుల హరీశ్వర్ రెడ్డి కుటుంబంపై నిందలు మోపడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ లక్ష్మయ్యాముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, మాజీ ఎంపీపీ రాజగోపాలచారి, బొంపల్లి ఎంపీటీసీ రాములు, వార్డు సభ్యుడు రమేశ్, నాయకులు నరేందర్‌రెడ్డి, పవన్ యాదవ్, షఫీ, అనంతయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, మైనొద్దీన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు